# గుడ్ మార్నింగ్

## మినీ కథ

"గుడ్ మార్నింగ్ సర్."

ఇంటర్వ్యూ చేసే ఆఫీసర్ ముందు నిలబడింది మెర్సీ. ఆ ఆఫీసర్ జాన్సన్‌కు స్టెనో ఉద్యోగంకోసం ఆ ఇంటర్వ్యూ.

తలెత్తిన జాన్సన్ మెర్సీని చూసి 'కలా నిజమా' అనుకున్నాడు.

అతను గత స్మృతులలోకి వెళ్ళిపోయాడు యాంత్రికంగా.

అతను అప్పుడు ఎ.సి కాలేజీలో బి.ఎస్సీ ఫైనలియర్ చదువుతున్నాడు. మెర్సీ బి.ఏ చదువుతోంది.

జాన్సన్ మొదటిసారి మెర్సీనికలిసినప్పుడు 'గుడ్‌మార్నింగ్' అన్నాడు. ఆమెను చూస్తే అతనికి అలా అనాలనిపించింది ఎందుకో—

కాని అలా ఎన్నిసార్లు గుడ్ మార్నింగ్ కొట్టినా, ఆమె ఒకరోజు కూడా రెస్పాన్స్ ఇవ్వకపోగా,

ఒక రోజున—

"మిస్టర్ నీకు ప్రేమపైత్యం తలకెక్కుతూంది. నీ సంగతి ప్రిన్సిపాల్‌కి చెప్తాను"అంది. తనకు ప్రిన్సిపాల్ దగ్గర, తోటి విద్యార్థుల దగ్గర తీవ్రమైన అవమానం జరిగింది.

తను కాలేజీలో ఏ అమ్మాయిని పలకరించినా తన 'గుడ్ మార్నింగ్'ని రిసీవ్ చేసుకునేవాళ్ళు, అలాంటిది ఈ మెర్సీకి ఎంత పొగరు అనుకున్నాడు జాన్సన్.

ఈలోగా కాలేజీలో స్టూడెంట్స్ యూనియన్ ఎలక్షన్స్ వచ్చాయి. జాన్సన్‌కి ఇదొక అనకాశంలా అనిపించింది.

ఒకరోజు కాలేజికి వచ్చే మెర్సీని దారిలో కలిసి, "మెర్సీ- ఇప్పటికైనా మించిపోయింది లేదు. నా గుడ్ మార్నింగ్‌ని రిసీవ్ చెసుకో- నిన్ను ఏకగ్రీవంగా ప్రెసిడెంట్‌గా ఎన్నిక చేయిస్తాను" అన్నాడు.

"నో- నెవ్వర్" అని గర్వంతో వెళ్ళిపోయింది.

దాని ఫలితం, పదిమందితో బాగా పరిచయం ఉన్న జాన్సన్ ప్రెసిడెంట్‌గా గెలవటం, మెర్సీకి డిపాజిట్ దక్కని విధంగా ఓడిపోవటం జరిగింది.



కాలేజీనుండి విడిపోయాక—

జాన్సన్‌కి ఇంజనీరింగ్ సీటురావటం. అది పూర్తిచేసి ఇప్పుడు ఇంజనీరు అయ్యాడు.

మళ్ళీ ఈరోజు ఇలా మెర్సీ అతని ముందు నిలబడింది—

తనను తదేకంగా చూస్తున్న జాన్సన్‌ను గుర్తించింది. మెర్సీకి కూడా పాత జ్ఞాపకాలు గుర్తుకువచ్చి వేధించాయి.

అంతే!

ఇంటర్వ్యూకోసం ఎదురు చూడనవసరం లేదు. జాన్సన్ ఎలాగూ తనను పనికిరానని సెలక్షన్ చేయడనుకుని వెనక్కు తిరిగింది. "మై డియర్ మెర్సీ- డోన్ట్ గో" అని నవ్వుతూ అన్నాడు.

ఆమె వెనక్కు తిరిగింది. ఆమె ముఖంలో కోపం.

"మెర్సీ-గర్వంలోను, పొగరుమోతుదనంలోనూ ఆడవాళ్ళు చాలా అందంగా ఉంటారు. అందుకని అలాంటి అందం ఉన్న నిన్ను జీతం తీసుకోనే స్టెనోగా కన్నా, నా జీవితంలో స్టెనోగా అప్పాయింట్ చేస్తున్నాను, ప్లీజ్ జాయిన్ టుడే" అన్నాడు.

అమితానందంతో అతన్ని చూసింది మెర్సీ.

—సిసింద్రీ
(నాగార్జున సాగర్)

## ఫర్ యువర్ ఇన్‌ఫర్‌మేషన్

మీకు తెలుసా ప్రపంచంలో మిక్కిలి పెద్దవిగా గుర్తింపబడినవి ఏవి, ఎక్కడ వున్నాయి

1) పెద్ద దేవాలయం
2) పెద్ద మసీదు
3) పెద్ద చర్చి
4) పెద్ద థియేటర్
5) పెద్ద స్టేడియం,
6) పెద్ద హాస్పిటల్
7) పెద్ద లైబ్రరీ

పంపినవారు: ఎ. దానకుమారి(జింక్ కాలని) విశాఖ

సమాధానాలకు 30వ పేజీ చూడండి